## చిన్నారులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం : ఎంఈఓ రాజబాబు



**ప్రత్తిపాడు , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** విద్యార్థిని విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మండల విద్యాశాఖ అధికారి వి రాజబాబు అన్నారు.అవార్డు గ్రహీత ఉత్తమ ఉపాధ్యాయురాలు పి స్వప్న దంపతులను మంగళవారం ప్రత్తిపాడు సరయు ఫంక్షన్ హాలులో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ఎంఈఓలు రాజబాబు,వై అచ్చిరాజు, జిల్లా యుటిఎఫ్ సహాద్యోగులు వివి రమణ మండల యూటీఎఫ్ అధ్యక్షులు కోడి శ్రీను ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజబాబు మండల యూటీఎఫ్ అధ్యక్షులు కోడి శ్రీనులు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది రానున్న రోజుల్లో మరెన్నో అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలు స్వప్న అందించిన సేవలను ఉన్నతాధికారులు గుర్తించడం హర్షనియమన్నారు.ఆమెను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు మెరుగైన విద్య బోధన సాగించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జనరల్ సెక్రెటరీ దొడ్డిపట్ల రాజబాబు,జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ఆర్ రామలింగేశ్వర రావు, సిహెచ్ఎల్ గణేష్, ఎం రమణ, ఎం రాజబాబు,జి ప్రసాద్ బాబు, సిహెచ్ సూర్యవతి, నాగేశ్వరరావు,శ్యామల,సిఆర్ఎంటి రాష్ట్ర అధ్యక్షులు రాంజీ ప్రసాద్,సుందర్ రావు,లైన్స్ క్లబ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం అందించిన లయన్స్ క్లబ్



**అంబాజీపేట , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ (పీఎంఎంఎస్ఎ) కార్యక్రమం సందర్భంగా అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.మాతృమూర్తి స్మృతితో అమలాపురం లయన్స్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ పి.ఎస్.శర్మ, డాక్టర్ ఎ. సుజాతలు గర్భిణీలకు చిక్కీలు, ఖర్జూరం,రాగిజావ పిండితో కూడిన పౌష్టికాహారం కిట్లను 40 మంది గర్భిణీలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పీఎచ్సీ వైద్యులు కె.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ దాతలు సమకూర్చిన పౌష్టికాహారాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి. అప్పారావు, పిహెచ్ఎన్ ఎం. భూలక్ష్మి, ఏఎన్ ఎమ్ లు, ఎంఎల్ఎచ్పీలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆదిత్య పోలీవేద - 2కె25 టెక్ ఫెస్ట్ పోస్టర్ విడుదల



**గండేపల్లి , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ఇంజనీర్స్ డే సందర్భంగా ఈ నెల 15,16 తేదీల్లో పోలీ వేద -2కె25 పేరిట టెక్ ఫెస్ట్ నిర్వహించడం జరుగు తుందని ఆదిత్య కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్. సతీష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ టెక్ ఫెస్ట్ కు సంబంధించిన క్యాంపై నింగ్ పోస్టర్ ను రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ జి.వి. రామచంద్ర రావు విడుదల చేసారని తెలియజేస్తూ "వేద" కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేసిన జి.వి. రామ చంద్రరావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఆదిత్య చేస్తున్న కృషిని కొనియా డారు.పోస్టర్ రూపొందించిన విద్యార్థులను అభినందించారు. ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల టెక్నికల్ నైపుణ్యాన్ని మెరుగు పరచడానికి నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిం చడానికి పోలీ వేద - 2కె25 వేదిక అవుతుందని తెలిపారు.ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి.వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో సాంకేతికత సృజనాత్మకత మేళవింపుగా జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రం మొత్తం మీద వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ టెక్నికల్ ప్రాజెక్ట్ తో పోటీ పడతారని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డీన్ ఏ. వి. మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్, వివిధ విభాగాలకు చెందిన విభాగాధిపతులు పాల్గొన్నారు.

## తాటిపాక ఏఎంసి చైర్ పర్సన్ కు అభినందనలు



**మామిడికుదురు ,సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త )** తాటిపాక గ్రామానికి చెందిన రాజోలు ఎంపిపి స్వర్గీయ కేతా శ్రీనివాస్ సతీమణి కేతా వెంకటలక్ష్మి రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమితులైన సందర్భంగా మామిడికుదురు తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం ఆమెను స్వగృహంలో కలసి అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.రాజోలు నియోజక వర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్, మామిడికుదురు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వర్ధినేని వెంకట రామయ్య,అప్పారి వెంకటేశ్వరరావు, కొమరాడ మాజీ సర్పంచ్ పోసంశెట్టి విస్సు,సాపే ఏకాదశి,వలవల సత్యనారాయణ, వలవల దొర,నామన రాధాకృష్ణ, జనసేన పార్టీ మైనారిటీ నాయకులు సర్కిల్ రజాలీ అబ్బాస్,పెచ్చెట్టి విజయ భాస్కరరావు తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రగతిలో ఘనంగా "వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే"




**గండేపల్లి , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "వరల్డ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ డే" సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు పవర్ ఫజిల్ అనే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ ఎనర్జి యెక్క ఉపయోగాలను తెలుసుకోవాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ మాట్లాడుతూ, విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఇటువంటి క్రార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను కనబరస్తూ అధునిక పరిజ్ఞానాన్ని పెంపోదించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మేనేజ్మెంట్ ఎం. వి. హరనాధబాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.వి. దుర్గాప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను బకాయిల వసూళ్లకు కలెక్టర్ జోక్యం కోరిన మున్సిపాలిటీ



**కోనసీమ బ్యూరో , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో 55 రాష్ట్ర ప్రభుత్వ శాఖలు మరియు ఒక కేంద్ర ప్రభుత్వ శాఖ వద్ద ఆస్తిపన్ను బకాయిలు పెండింగ్పై కలెక్టర్ దృష్టికి కమిషనర్ నిర్మల్ కుమార్ తీసుకెళ్లారు. అనేకసార్లు గుర్తు చేసినా పూర్తి చెల్లింపులు జరగకపోవడంతో బకాయిలు పెరిగి పోయాయని శాఖల వారీగా జాబితాను జిల్లా కలెక్టర్కి మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ సమర్పించారు. గడువులోపు బకాయిలు చెల్లించటం, ప్రస్తుత పన్ను క్రమం తప్పకుండా చెల్లించడం, నోడల్ అధికారిని నియమిం చాలంటూ సూచనలు చేశారు. అవసరమైతే ఆన్లైన్ చెల్లింపులు మరియు త్రైమాసిక వాయిదా సౌకర్యం కల్పించేందుకు మున్సిపాలిటీ సిద్ధమని కమిషనర్ తెలిపారు.

## రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా పోతుల మోహనరావు



**గండేపల్లి , సెప్టెంబర్ 09 ,( ప్రభాతవార్త ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా గండేపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల వెంకన్న చౌదరి (మోహన రావు) నియమించబడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పదకొండు మంది బోర్డు డైరెక్టర్ లుగా ప్రభుత్వం ఎంపిక చేసింది కాకినాడ జిల్లా నుండి మోహన్ రావు కు అవకాశం రావడం పై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు ఆయన స్వగ్రామం గండేపల్లి మండలం సింగరంపాలెంలో పార్టీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో డైరెక్టర్ గా నియమించినందుకు కృషిచేసిన స్థానిక శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కి, జిల్లా టిడిపి అధ్యక్షులు, నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో కమ్మ కులంలో అనేకమంది పేదవారు ఉన్నారని వారి సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన నియోజకవర్గ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి, ఎమ్మెల్యే నానాజీ**



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** భావితరాల భవిష్యత్తు బంగారు బాటలో పయనించేందుకు ,అక్షర జ్ఞానాన్ని అందించే గురువుల పాత్ర ఎంతో కీలకమైనదని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అన్నారు. గురు పూజోత్సవం పురస్కరించుకుని రమణయ్యపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర , జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పలువురు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే నానాజీ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 117 జీవో తీసుకువచ్చారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, అవగాహన నైతిక విలువలతో కూడిన విద్యా బోధన ఉపాధ్యాయులు అందిస్తున్నారనీ ఎమ్మెల్యే అన్నారు.అలాగే నియోజకవర్గంలో 35 మోడల్ స్కూల్స్,మూడు హై స్కూల్స్ ఎంపీ చేయడం జరిగిందన్నారు .విద్యార్థిని విద్యార్థులకు నిరంతరం విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ వారి ఉన్నతిలో ఉపాధ్యాయులు పాత్ర ఎంతో కీలకమన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని , ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎంఈఓ తుమ్మల రంగారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీ ను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నందిపాటి ఎంపీపీ అనంతలక్ష్మి ,ఎంపీడీవో పసుపులేటి సతీష్ , ఎంఈఓ రంగారావు,ఖాదీ బోర్డు డైరెక్టర్ శిరంగు శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు, యూరియా కొరత పై వైసీపీ ధర్నా



**కాకినాడ రూరల్ , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కాకినాడలో అన్నదాత కు అండ గా కాకినాడలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్రంలో రైతుల కోసం, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రైతులకు తగిన మద్దతు ధర లభించక. పంటల ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడడం జరుగుతోందన్నారు. బియ్యం విషయంలో రైతులు సరైన ధర పొందలేకపోతున్నారని మార్కెట్లో బియ్యం ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో పంటలకు అవసరమైన యూరియా ఎరువులు చాలా కొరతగా ఉన్నాయని తక్షణమే వాటిని రైతులకు అందించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. అనంతరం ధర్నా చేస్తున్న వారి దగ్గరికి కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు వెల్లి వినతిపత్రం స్వీకరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి , వైసిపి నాయకులు బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాస రావు, అల్లి రాజుబాబు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా పై దుష్ప్రచారం తగదు



**మామిడికుదురు , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** రైతులకు యూరియా అందుబాటులో లేదని వైకాపా అసత్య ప్రచారాలు చేస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజోలు నియోజక వర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఈలి శ్రీనివాస్ పేర్కొన్నారు .మంగళవారం మామిడికుదురు లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి అవసరమైన యూరియా ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతో వారు వెంటనే స్పందించి యూరియాను సరఫరా చేశారని ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోనూ,రైతు సేవా కేంద్రాల్లోనూ,గ్రామ సచివాలయాలోనూ ప్రైవేట్ మార్కెట్ లో యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటివరకు 80,500 మెట్రిక్ టన్నులు యూరియా వివిధ జిల్లాలకు సరఫరా చేశారని ,మరో 25,000 టన్నులు రాష్ట్రానికి రానున్నదని ,రైతు లెవరూ ఆందోళన చెందటం లేదని వైసిపి పార్టీ లేనిపోని రాద్ధాంతం చేయడం తగదన్నారు.కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని అన్నదాత సుఖీభవ పథకం అమలుచేసి ఇచ్చినమాట నిలబెట్టుకుందని గత వైసీపీ ప్రభుత్వంలో బకాయిపెట్టిన ధాన్యం డబ్బులు 1600 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని వారు చేస్తున్న అన్నదాత పోరుబాట కార్యక్రమానికి రైతుల మద్దతు లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కంచి విశ్వనాథం, నామన రాధా కృష్ణ మనోహర్, వర్ధినేని వెంకటరామయ్య, అప్పారి వేంకటేశ్వర రావు, సాపే ఏకాదశి, పెచ్చెట్టి విజయ భాస్కరరావు, యర్రంశెట్టి తాతబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకలను నిర్మూలించండి...పంటలను కాపాడుకోండి



**మామిడికుదురు , సెప్టెంబర్ 09 , ( ప్రభాతవార్త ) :** మండలంలోని నగరం గ్రామంలో మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ఎన్ వివి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న ఎలుకల మందును ఉపయోగించి రైతులందరూ సామూహికంగా ఎలుకలను నిర్మూలించి పంటలను కాపాడుకోవాలని సూచించారు. వరి పంటలో ఒక ఎకరాకు విషపు ఎరను తయారు చేయుటకు 192 గ్రాముల బియ్యపు నూకలు,4 గ్రాములబ్రోమోడయోలిన్ ఎలుకలమందు,4 గ్రాముల నూనె కలిపి విషపు ఎరను తయారుచేసి,10 గ్రాముల చొప్పున పొట్లాలుగా కట్టి ఎలుకల బొరియల వద్ద ఉంచాలన్నారు. రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకొని సామూహికంగా ఎలుకలని నిర్మూలించి వరి పంటలో అధిక దిగుబడి సాధించాలనన్నారు. ఈ కార్యక్రమంలో యూరియా లభ్యత యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు .మామిడికుదురు మండలంలో 60 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని,నగరం-2 రైతుసేవా కేంద్రంలో 10 టన్నుల యూరియా అందుబాటులో ఉందని కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జాలెం సుబ్బారావు, జాలెం శ్రీనివాస రాజా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి కె.సురేష్ కుమార్, వీఆర్వో కె.శ్రీనివాస్,గ్రామ వ్యవసాయ సహాయకులు నవీన్ ,వెంకటేశ్వర్లు ,నీటి సంఘం డైరెక్టర్ తాటికాయల ఉదయ భాస్కర్,రైతులు కడలి బాబురావు ,కడలి నాగేశ్వరరావు,వానరాశి త్రిమూర్తులు, నేదూరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా యూరియా నిల్వలు..వైసీపీ నాయకులు దృష్ప్రచారం తగదు

**: సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామబద్ర రాజు**



**ఆత్రేయపురం ,సెప్టెంబర్ 09, ( ప్రభాతవార్త )** యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న గత సంవత్సరం ఈ సమయానికి ఎన్ని బస్తాలు యూరియా రైతులకు అందిందో అంతకుమించి ఈ సంవత్సరం సరఫరా జరిగిందని అయినా వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆత్రేయపురం సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామబద్ర రాజు అన్నారు. ఆత్రేయపురం మండల పరిధిలో వ్యవసాయ సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా వున్నాయని మంగళవారం కోనసీమ జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు సోమవారం మండల పరిధిలోని ఆత్రేయపురం మండల వ్యవసాయ కార్యాలయం, కట్టుంగ గ్రామాల రైతు సేవ కేంద్రం నందు రైతులందరికీ రైతుల అవుచ్ రీచ్ కార్యక్రమంలో యూరియ (ఎరువుల) లభ్యత పై అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ముదునూరి రామభద్రరాజు మాట్లాడుతూ వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ అవసరాలకు సరిపడా ఎరువులు నిల్వలు వున్నాయని అన్నారు. సాగులో రైతులు ఎరువుల వినియోగం తగ్గించి అవసరాల మేరకు ఎరువులు వినియోగించి నాణ్యమైన దిగుబడులు సాదించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, పిఎస్ రాజు,మండల వ్యవసాయ అధికారి, భార్గవ్ మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

